# కాంగ్రెస్‌ను పాతరేయాలి.. బీఆర్ఎస్‌కు పట్టంగట్టాలి

- ఓట్ల కోసం వచ్చే హస్తం పార్టీల నేతలను నమ్మొద్దు
- చెయ్యికి ఓటేస్తే 3 గంటల కరెంటే దిక్కు
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గులాబీ పార్టీలోకి భారీగా చేరికలు



పెద్దపల్లి: బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్16: యాభై ఏండ్లు పాలించి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పాతరేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తొమ్మిదన్నరేండ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి, జూలపల్లి మండలం వెంకట్రావ్‌పల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 30న నిర్వహించే పోలింగ్‌లో గులాబీ పార్టీకి ఓట్ల జాతర సాగుతుందన్నారు. అధికారం ఉన్నప్పుడు చేయని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏదో చేస్తామని మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఓటేస్తే 3 గంటల కరెంటే దిక్కువుతుందని, కారు ఓటేస్తే 3 పంటలు సమృద్ధిగా పండేందుకు కరెంట్, సాగునీరు అందుతుందన్నారు. పెద్దపల్లిలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు.

### చేరింది వీరే..

పెద్దపల్లి 9వవార్డు కాంగ్రెస్‌కు చెందిన సయ్యద్ జుబేర్, 11వ వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఎండీ యాకూబ్, 28వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కనమల్ల ప్రదీప్ కుమార్ చేరారు. ఇక్కడ పెద్దపల్లి ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, నాయకులు వైద శ్రీనివాస్, పూదరి చందు, అజ్మత్, మహబూబ్, మహమ్మద్ సలీం, యాకుబ్, ఉప్పు రమేశ్, మాడిశెట్టి తిరుపతి, బైరం నటరాజ్, దుస్స అశోక్, గుర్రం అనిల్ కుమార్, బొల్లం అనిల్‌కుమార్, యాకూబ్, షకిల్, అజార్, కీర్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

### వెంకట్రావుపల్లి నుంచి...

వెంకట్రావుపల్లికి చెందిన మహంకాళి రత్నం, కొమ్మ సది, దాడి మల్లయ్య, మల్లెత్తుల కొంరయ్య, అంజయ్య, అజయ్, మహంకాళి చిన్న, రాజయ్య, తిరుపతి, బాపు, లచ్చన్న, రవి, ఐలయ్య, కుమార్, లింగయ్య ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లె స్వరూప, ప్రసాద్, దుగ్యాల వెంకట్‌రావు, మచ్చ యాదగిరి, బడుగు ఈశ్వర్, గ్రామాధ్యక్షుడు మల్లయ్య, కొమ్మ సతీశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు

- నాడు లోవోల్టేజీతో కాలిన మోటర్లు
- బీఆర్ఎస్ హయాంలోనే 24 గంటల విద్యుత్
- ఐడీసీ మాజీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి



కమాన్‌పూర్ : నాగారంలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మంథని ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి

కమాన్‌పూర్, నవంబర్ 16: 'కాంగ్రెస్ పాలనలో కరెంట్‌రాక ప్రజలు అష్టకష్టాలు పడ్డారు.. లోవోల్టేజీతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ నాయకులు ఉచిత కరెంట్ మా పేటేంట్' అని చెప్పుకోవడం సిగ్గుచేటని ఐడీసీ మాజీ చైర్మన్, మంథని నియోజకర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కమాన్‌పూర్ మండలం నాగారంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు లోవోల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతులు చందాలు వేసుకొని బాగు చేయించునే దుర్భర పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. కానీ బీఆర్ఎస్ పాలనలో అలాంటి పరిస్థితులు లేవన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామని, ఎక్కడా అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలు లేవన్నారు. ఆనాడు తెలంగాణలో 19 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా 86 లక్షల డోమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడంపై ఇంజినీర్లు, నిపుణులతో సీఎం కేసీఆర్ మేధోమథనం చేసి నాలుగు నెలల తర్వాత 24 గంటల కరెంట్‌కు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. రైతులు రెండు పంటలు పండించుకోని సంతోషంగా ఉన్నారన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు చెబుతూ గంధరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, స్థానిక సర్పంచ్ ఇటవేన కొమురమ్మ, కొమురయ్య, రాణాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు నడిగొట్టు సంపత్, ఏఎంసీ డైరెక్టర్ పెండ్లి నారాయణ, బీఆర్ఎస్ గ్రామ వాఖ అధ్యక్షులు దీకొండ కొమురయ్య, నాయకులు కొయ్యడ సంపత్, బొడ్డుపెల్లి సతీష్, మేకల ఎల్లయ్య, నల్లగొండ నాగరాజు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయండి

- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 16: గోదావరిఖని చౌరస్తా వద్ద ఈ నెల 18న శనివారం మంత్రి కేటీఆర్ రోడ్‌షోను ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఖనిలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 18న ఉదయం 11 గంటలకు కేటీఆర్ రామగుండం కమిషనరేట్‌కు చేరుకుని అక్కడ నుంచి రోడ్డు మార్గం గుండా గోదావరిఖని చౌరస్తాకు వచ్చి అక్కడ జరిగే రోడ్ షోలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలోనే అన్నివర్గాలకు మేలు జరిగిందని పేర్కొన్నారు. మేయర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ రామగుండం అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయించిన ఘనత మంత్రి కేటీఆర్‌కే దక్కిందని కొనియాడారు. ఈ నిధులతో గోదావరిఖనిలో పలు జంక్షన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి రామగుండం నుంచి కోరుకంటి చందర్ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, నాయకులు మురళీధర్ రావు, గోపు ఐలయ్య, మాదాసు రాంమ్మూర్తి, చిప్ప రాజేశ్, తోడేటి శంకర్, గుంపుల ఓదెలు, దేవరాజ్, పీటీ స్వామి, రత్నాకర్, మొగిలి, మారుతి పాల్గొన్నారు.

# కేసీఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే మోసం

- బీఆర్ఎస్ పాలనలోనే అన్నివర్గాలకు న్యాయం
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో ముమ్మర ప్రచారం



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న పుట్ట మధూకర్

కమాన్‌పూర్/పాలకుర్తి నవంబర్ 16: ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన సీఎం కేసీఆర్ పాలన అంటే నమ్మకం..యాభై ఏండ్లు అధికారమిస్తే కుంభకోణాలకు పాల్పడ్డ కాంగ్రెస్ అంటే మోసం..'అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. ఎన్నికల ముందర అబద్ధాల గ్యారెంటీలతో ముందుకొస్తున్న హస్తం పార్టీ నాయకులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమాన్‌పూర్ మండలంలోని రేపల్లెవాడ, నాగారం, లింగాల, రొంపికుంట, పేరపల్లి, గొల్లపల్లి, పెంచికల్‌పేట, జూలపల్లి, గుండారం, పాలకుర్తి మండలం రాణాపూర్, కన్నాల, భామ్లనాయక్‌తండా, జీడీనగర్ గ్రామాల్లో గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. కన్నాల ఎల్లమ్మ గుడి వద్ద గీత కార్మికులను ఓటు అభ్యర్థించారు. ఆయాగ్రామాల్లో మధూకర్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులిచ్చి, తిలకందిద్ది ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఓటర్లకు గోడగడియారాలు పంచి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. కారు గుర్తుకు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ప్రజలు ఆలోచించాలని అందుబాటులో ఉండే తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కమాన్‌పూర్ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు ఇనగంటి రామారావు, అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ గడప క్రిష్ణమూర్తి, బీసీ సెల్ మండల అధ్యక్షులు నడిగొట్టు సంపత్, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఇటవేన కొమురమ్మ, గొడిసెల ఉమా, చిందం తిరుపతి, తాటికొండ శంకర్, జాబు సతీష్, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, అబ్బిడి వినోద, పోలుదాసరి సాయికుమార్, నాయకులు కొయ్యడ రవి, దీకొండ కొమురయ్య, శ్రీధర్, పోలుదాసరి వినోద్, దండె కిషన్, బాద్రపు మల్లేష్, భూమయ్య, పాలకుర్తిలో జిల్లా నాయకులు పీట్ల గోపాల్, మల్క రామస్వామి, సర్పంచ్ బదావరాజునాయక్, మల్కచంద్రకళ, ఎంపీటీసీ ఎం.ఎ.అతిక్, బండారి మౌనికాకిరణ్, స్రవంతి సదానందం, ఉప సర్పంచ్‌లు పుట్టరంజిత్, కాదాసు శారదాతిరుపతి, కన్నాల ఫ్యాక్స్ వైస్‌చైర్మన్ కురిక్యా సురేశ్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పాలదయానంద్, గ్రామశాఖ అధ్యక్షులు ఖాదర్‌పాషా, లక్ష్మణ్, ఇటిక్యాల శ్రీకాంత్, గండికోట బొబ్బిలి, సాగర్, రాయమల్లు, యూసుఫ్, ఇసారపు శివ, సంజీవ్‌కుమార్, చంద్‌పాష, లక్ష్మీనారాయణ, అనిల్ పాల్గొన్నారు.

# తిన్నరేవు మరువం.. కారుకే ఓటేత్తం..



పెద్దపల్లి మండలం బ్రహ్మణపల్లికి చెందిన నడిగొట్టు చంద్రమ్మ 'బిడ్డా.. నాఓటు మధుకే' అని చెప్పడంతో ఆప్యాయంగా పలుకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి



మంథనిలోని 3వ వార్డులో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

'అవ్వా.. ఎట్లున్నవు.. పాణం బాగున్నదా ' అంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి బ్రహ్మణపల్లికి చెందిన వృద్ధురాలు చంద్రమ్మను ఆత్మీయంగా పలుకరించారు. కారు గుర్తుకు ఓటేయాలని అర్థించారు. దీంతో ఆమె నెలనెలా రెండువేల పింఛన్ అత్తది బిడ్డా తిన్నరేవు మరువం కారుకే ఓటేస్తం అని చెప్పడంతో మమతారెడ్డి మురిసిపోయారు. అలాగే మంథని బల్దియా పరిధిలోని 3వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఓ వృద్ధురాలిని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. శైలజ సంతోషం వ్యక్తం చేశారు.

-పెద్దపల్లి/ మంథని నవంబర్ 16